అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే సంజీవరెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సిర్గాపూర్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యాదవరావు, దేవదాస్, రాజేందర్ పాటిల్, జయరాజ్, మధుసూదన్, మాజీ ఎంపీటీసీ పీరప్ప పాల్గొన్నారు.

తపస్ మండల అధ్యక్షుడిగా యాదయ్య



రాయికోడ్(అందోల్): ఉపాధ్యాయ సంఘం రాయికోడ్ మండల అధ్యక్షుడిగా సింగితం జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా కోడూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రామేష్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర, జిల్లా సంఘాల ఆదేశాల మేరకు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించడంలో కృషి చేసిన సంఘం నాయకులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

చెత్తబుట్టల పంపిణీ



చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

సదాశివపేట (సంగారెడ్డి): ప్రజలందరూ తడి పొడి చెత్త బుట్టలను సద్వినియోగించుకోవాలని కౌన్సిలర్ ఆకుల శివకుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 20వ వార్డులో ఇంటింటికి తడిపొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ కు వచే మున్సిపల్ సిబ్బందికి అందజేయా లని సూచించారు. కార్యక్రమంలో మల్లికార్జున స్వామి, సుధాకర్‌సాగర్, మహిళలు పాల్గొన్నారు.

గీతా పారాయణం



గీతా పారాయణం నిర్వహిస్తున్న భక్తులు

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలం, మధుర గ్రామ శివారులోని దత్తాత్రేయ క్షేత్రంలో దత్త జయంతి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం గీతా పారాయణం నిర్వహించినట్లు ఆలయ క్షేత్రాధిపతి సభాపతి శర్మ తెలిపారు. దత్తాచల క్షేత్రంలో వారం రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వర్గీకరణకు సహకరించండి



సురేందర్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని బీహెచ్ఈఎల్ ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం వెనుకబడిన కులాలకు రిజర్వేషన్ కల్పించిందన్నారు. గత 30ఏళ్లుగా మందకృష్ణ మాదిగ షెడ్యూల్డ్ కులాల్లో ఉన్న 59 ఉపకులాలకు న్యాయం జరగాలని అందుకు ఎస్సీ వర్గీకరణ జరగాలని పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఇటీవల సుప్రీంకోర్టు సైతం వర్గీకరణ చేసుకోవచ్చాని తీర్పు ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. అందరికీ న్యాయం జరిగేలా వర్గీకరణకు సహకరించాలని కోరారు.

గ్రంథాలయం తనిఖీ

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ లైబ్రరీని గ్రంథాలయ జిల్లా చైర్మన్ అంజయ్య ఆదివారం తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని పుస్తకాలను పరిశీలించారు. అక్కడే ఉన్న పాఠకులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. గ్రంథాయాలను యువత సద్వినియోగం చేసుకోవాలని, అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ ఇక్కడ ఉచితంగా లభిస్తుందన్నారు. విద్యార్థులు పుస్తకపఠనం చేసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు.

పత్తితీతకు వలస కూలీలు

పత్తితీత పనుల కోసం వలస కూలీలు వస్తున్నారు. ఇక్కడే కొన్ని నెలల పాటు నివాసముంటారు. పనులు ముగిసిన అనంతరం సొంత గ్రామాలకు లేదా మరొక ప్రాంతానికి తరలివెళ్తారు. స్థానికంగా కూలీల కొరత వేధిస్తుండగా.. వీరి రాకతో రైతులు ఊరట చెందుతున్నారు.

- ఐదు నెలల పాటు ఇక్కడే నివాసం
- కర్నూలు, మహబూబ్‌నగర్, నల్లగొండ నుంచి రాక



గుడారాలు వేసుకున్న వలస కూలీలు (ఫైల్)

మునిపల్లి(అందోల్): మండలంలోని పత్తితీత పనులు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుతో పాటు తెలంగాణ మహబూబ్‌నగర్, నల్లగొండ, ఇతర జిల్లాల నుంచి సొంత గ్రామాలను వదిలి భార్యాపిల్లలతో కలిసి కూలీలు వచ్చారు. వచ్చిన వారు పొలాల్లోనే గుడారాలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు. ఒక గ్రూప్‌గా ఏర్పడి వలస వస్తున్నారు. వారికి అవసరమైన సమయంలో రైతులు డబ్బులిస్తున్నారు. రెక్కాడితే గానీ డొక్కా నిండని బతుకులు మావి అంటున్నారు. కుటుంబం అంతా కలిసి పని చేస్తేనే బతుకు బండి నడిచేదంటున్నారు. రైతులు విత్తనాలు నాటి కలుపుతీత పనుల దగ్గర నుంచి పత్తి పంట తీసే వరకు రోజు కూలీ మాట్లాడుకున్నారు. ఆ ప్రకారం ముందే కొంత నగదు రైతులు ఇస్తారు. ఇంకొందరు ఇళ్లను అద్దెకు తీసుకున్నారు. ఇక్కడే ఐదు నెలలు లేక మూడు నెలలపాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తెల్లవారుజాము 5 గంటలకే పనిలోకి దిగి సాయంత్రం 5 గంటల తర్వాత బయటికి వస్తారు. ఏ రోజు కూలి ఆరోజే లెక్కిస్తారు. తమ ప్రాంతాల్లో ఖాళీగా ఉండి ఇక్కడి వచ్చి రోజుకు రూ.500 సంపాదిస్తున్నారు.

చేతి నిండా పని..



భార్యా పిల్లలతో కలిసి జీవనోపాధి కోసం ఎంత దూరమైన పని చేయడానికి వెళ్తాం. పని చేయించుకున్న వారు పనిని బట్టి కూలి డబ్బులు ఇస్తారు. సీజన్‌లో ఐదు, మూడు నెలల పాటు చేతి నిండా పని దొరుకుతుంది.

– నర్సింహులు, కూలీ, (మహబూబ్‌నగర్)

ముందే అడ్వాన్స్



పత్తి పంట చేతికి రాక ముందే కూలీలకు అడ్వాన్స్ ఇస్తా. గ్రామాల్లో కూలీల కొరత అధికంగా ఉంది. దీంతో ముందే కూలీలను మాట్లాడుకుంటున్నా ఆ ప్రకారం కూలి ఇస్తున్నాను.

– బి. మాణయ్య (ఎటిగడ్డ సంగ్యం, సదాశివపేట మండలం)

దైవచింతనతో మానసిక ప్రశాంతత



హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్న భక్తులు

న్యాయవాది రమాదేవి

పటాన్‌చెరు టౌన్: దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని న్యాయవాది రమాదేవి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని రామలింగేశ్వర దేవస్థానంలో ఏర్పాటు చేసిన హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. భక్తులతో కలిసి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం న్యాయవాది రమాదేవి మాట్లాడుతూ...దేవాలయాలకు వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్లో దేశభక్తి, భక్తిభావాన్ని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో వివేకానంద సేవ సమితి జిల్లా అధ్యక్షుడు శేషాద్రి, పటాన్‌చెరు అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, జగన్‌రెడ్డి, ప్రవీణ్ బజరంగదళ్, జిల్లా సహా బ్రాముక్ మనోజ్, అర్చకులు మహేష్, గణేశ్ పాల్గొన్నారు.

మురుగు నీటితో అవస్థలు



రోడ్డు పక్కన నిలిచి మురుగు నీరు

ఝరాసంగం(జహీరాబాద్): రోడ్డు పక్కన ప్రవహిస్తున్న మురుగు నీటితో అవస్థలు తప్పటం లేదు. మండలంలోని చీలమామిడి నుంచి జీర్లపల్లి వస్తున్న క్రమంలో రోడ్డు పక్కన నిల్వ ఉన్న మురుగు నీరు దుర్వాసన వెదజల్లుతోంది. గ్రామంలోని పలు కాలనీల మురుగునీరు రోడ్డు పక్కన కాలువలోకి వదులుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. కాలువలోని మురికిని తొలగించకపోవటంతో మురుగు నిండిపోయింది. రహదారుల వెంట రాకపోకలు సాగించే వారితో పాటు పంట పొలాలకు వెళ్లే రైతులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇటు వైపు నుంచి రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోవటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

సంగారెడ్డి : పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని చౌటకూర్ మండలం శివంపేట జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. 1997–98 సంవత్సరానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం కలుసుకొని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు.

ఘనంగా మహా పడిపూజ



పూజ నిర్వహించిన అయ్యప్పస్వాములు

సంగారెడ్డి టౌన్ : సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లిలోని జీఆర్ఆర్ గార్డెన్‌లో మాణిక్య రెడ్డి గురుస్వామి 18వ నారికేళ అయ్యప్పస్వామి మహా పడిపూజ ఆదివారం ఘనంగా నిర్వహించారు. గంగాధర్ శర్మ గురుస్వామి వైదిక పర్యవేక్షణలో పూజా కార్యక్రమం జరిగింది. జంగిరెడ్డి భజన బృందం ఆధ్వర్యంలో పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు, మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు

అధ్వానంగా అల్లీపూర్ అండర్ బ్రిడ్జి రోడ్డు



దెబ్బతిన్న అల్లీపూర్ అండర్ బ్రిడ్జి రోడ్డు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని అల్లీపూర్ అండర్ బ్రిడ్జి రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తున్న వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మండలంలోని అల్లీపూర్, రంజోల్ గ్రామాల పరిధి నుంచి రైల్వే లైన్ ఉంది. పొలాలకు వెళ్లే రైతులు, ప్రజలు రైలు పట్టాలు దాటి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. రైల్వే గేటుకు కాపాలదారులు లేనందున ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. దీంతో పది సంవత్సరాల క్రితం అల్లీపూర్, రంజోల్ గ్రామాల పరిధిలో రెండు అండర్ బ్రిడ్జిలను నిర్మించారు. పూర్తిస్థాయిలో కాకుండా తాత్కాలికంగా రోడ్డును వేశారు. రోడ్డు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం నీరు వెళ్లడానికి సరైన దారి లేక వాన కురిసిన ప్రతిసారి బ్రిడ్జి వద్ద నీరు చేరి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. రంజోల్ పరిధిలో బాబానగర్ వద్ద నిర్మించిన బ్రిడ్జి వద్ద ఇటీవలె రోడ్డుకు మరమ్మతులు చేశారు. కానీ అల్లీపూర్ వద్ద గల బ్రిడ్జి రోడ్డును ఎవరు పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

10న కలెక్టర్ కార్యాలయం ముట్టడి

సదాశివపేట(సంగారెడ్డి): ప్రభుత్వం పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల10న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు జావేద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, మైనార్టీ విద్యార్థుల స్కాలర్‌షిప్ విడుదలలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నందున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు అనంతయ్య, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేష్ పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆటల పోటీలు

జహీరాబాద్ టౌన్: గ్రామీణ యువతీ యువకుల్లో క్రీడానైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఈ నెల 10 నుంచి మూడు రోజుల పాటు మండలస్థాయి సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని రంజోల్ ప్రభుత్వ శ్రీసంగమేశ్వర పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో పోటీలు జరగనున్నట్లు తెలిపారు. అండర్–14, అండర్–18, 18 సంవత్సరాల నిండిన మూడు క్యాటగిరిలో మహిళలు, పురుషులకు పోటీలు ఉంటాయన్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, యోగా ఆటల పోటీలు జరగనున్నట్లు చెప్పారు.

కుక్కల దాడులను అరికట్టాలి

నారాయణఖేడ్: ఖేడ్ పరిధిలో ప్రజలపై కుక్కల దాడులను అధికంగా జరుగుతున్నాయి. అధికార యంత్రాంగం అరికట్టాలని మాజీ జెడ్పీటీసీ లక్ష్మీబాయి, ఖేడ్ నియోజకవర్గ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మల్గొండ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ర్యాకల్, లింగాపూర్ గ్రామాలకు చెందిన కుక్కల దాడుల్లో గాయపడి ఖేడ్ ప్రాంతీయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురు బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక గ్రామాల్లో వీధికుక్కలు చిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయని తెలిపారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నవోదయ మంజూరుపై హర్షం

జహీరాబాద్ టౌన్: కేంద్ర ప్రభుత్వం జిల్లాకు నవోదయ పాఠశాలను మంజూరు చేయడంపై బీజేవైఎం కన్వీనర్ నరేష్ పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వర్గల్‌లో ఒక్కటే నవోదయ పాఠశాల ఉండడంతో జిల్లాకు చెందిన విద్యార్థులకు సీట్లు లభించడం కష్టంగా ఉండేదన్నారు. సంగారెడ్డి జిల్లాకు కొత్తగా నవోదయ పాఠశాల మంజూరుతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. జిల్లాకు నవోదయ తీసుకొచ్చిన బీజేపీ మంత్రులు, ఎంపీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఫిబ్రవరి 15న సెలవుదినంగా ప్రకటించాలి



మాట్లాడుతున్న రాజునాయక్

నారాయణఖేడ్: బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 15న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని ఉమ్మడి మెదక్ జిల్లా బంజారా సేవాలాల్ సంఘం ప్రచార కార్యదర్శి రాజునాయక్ కోరారు. ఆదివారం ఖేడ్‌లో సంఘం నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.. దేశంలో బంజారా గిరిజనుల జనాభా 15 కోట్లు ఉండగా రాష్ట్రంలో కోటి వరకు ఉంటుందన్నారు. వారి మనోభావాలను గౌరవిస్తూ సెలవుదినంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం ఖేడ్ డివిజన్ నాయకులు రవీందర్‌నాయక్, లక్ష్మణ్ చౌహాన్, మోహన్‌నాయక్, హనుమంతు, సోమ్లానాయక్ పాల్గొన్నారు.

మానవత్వం చాటిన పోలీసులు



వృద్ధురాలిని అనాథ ఆశ్రమానికి తరలిస్తున్న పోలీసులు

జహీరాబాద్ టౌన్: ఓ వృద్ధురాలిని జహీరాబాద్ పోలీసులు అనాథ ఆశ్రమానికి తరలించారు. మహారాష్ట్రలోని పండరిపురం ప్రాంతానికి చెందిన ముంజు తాయి(65) కొన్ని నెలల నుంచి జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవరణలో ఉంటుంది. కుటుంబ సభ్యులు ఆమె వద్ద ఉన్న ఆస్తిని తీసుకుని వదిలేయడంతో యాచకురాలిగా జీవనం సాగిస్తుంది. ఆమెను గమనించిన ఆస్పత్రి సూపరింటెండెంట్ జహీరాబాద్ టౌన్ ఎస్ఐకి లిఖితపూర్వంగా సమాచారం ఇచ్చారు. ఎస్ఐ కాశీనాథ్ ఆదివారం ఆమెను హైదరాబాద్‌లోని అమ్మానాన్న అనాథ ఆశ్రమానికి పోలీసు ఎస్కార్ట్‌తో తరలించారు. పోలీసులకు కుటుంబ సభ్యుల వివరాలు చెప్పడానికి ఆమె నిరాకరించడం గమనార్హం.

కాంగ్రెస్‌పై విమర్శలు అర్థరహితం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాష్‌రాథోడ్

నారాయణఖేడ్: కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు బీఆర్ఎస్, బీజేపీలకు లేదని జిల్లా దిశా కమిటీ సభ్యుడు ప్రకాష్ రాథోడ్ అన్నారు. ఆదివారం ఖేడ్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా ఏడాదిలో 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే సిలిండర్, ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం, స్వయం సహాయక సంఘాలకు రూ.20 లక్షల రుణాలు, హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీల పెంపుతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సమావేశంలో నాయకులు సురేష్‌నాయక్, రవి, మోహన్, సుభాష్ ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



నూతన ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే

ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి పేర్కొన్నారు. నారాయణఖేడ్, నాగల్‌గిద్ద, కల్హేర్ మండలాలకు సంబంధించి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మనూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం 32మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 23మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం డీఎస్సీలో నూతన ఉపాధ్యాయులుగా ఎంపికైన వారి తో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని, వారి ఉన్నతికి ఉపాధ్యాయులు కంకణబద్ధులై కృషి చేయాలని కోరారు. పాఠశాలల్లో హాజరు శాతం పెంచాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినోద్‌పాటిల్, పండరిరెడ్డి, దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, దొండె రావు, సంగన్న, దీపక్‌రెడ్డి, సిద్ధారెడ్డి, పాల్గొన్నారు.

సిర్గాపూర్ మండల కేంద్రంలో



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సిర్గాపూర్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. కార్యకమంలో నాయకులు యాదవరావు, దేవదాస్, రాజేందర్ పాటిల్, జయరాజ్, మధుసూదన్, మాజీ ఎంపీటీసీ పీరప్ప పాల్గొన్నారు.

రోడ్లపై అడ్డదిడ్డంగా పార్కింగ్



రోడ్డుపై నిలిపిన భారీ వాహనాలు

జిన్నారం (పటాన్‌చెరు): గుమ్మడిదల మండలం పారిశ్రామికవాడలోని ప్రధాన రహదారులపై నిత్యం భారీ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బొంతపల్లి పారిశ్రామికవాడలోని పరిశ్రమల ముందు భాగంలో రోడ్డుపైనే ట్యాంకర్లు, లారీలు వరుసగా పార్కింగ్ చేస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు వాపోయారు. గ్రాండ్యువల్స్ పరిశ్రమ ఎదుట నిత్యం భారీ వాహనాలు పార్క్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో రాత్రి వేళల్లో పరిశ్రమల నుంచి విధులు ముగించుకొని వెళ్తున్న కార్మికులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మల్లన్న జాతర ప్రారంభం



భారీగా తరలివచ్చి దర్శించుకుంటున్న భక్తులు

జహీరాబాద్: జహీరాబాద్‌కు సమీప కర్ణాటకలో మైలార్ మల్లన్న జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు జనవరి 3న వరకు కొనసాగనున్నాయి. బాల్కి తాలూకా ఖానాపురంలోని ఆలయానికి భక్తులు పోటెత్తారు. మలచాపూర్ గ్రామంలోని మలసకంత దేవాలయం నుంచి ఉత్సవాలు ప్రారంభించారు. ఐరాణి మైలార మల్లన్న ఆలయంలో మల్లన్న స్వామి, మలసకంత, భానుడి కల్యాణాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బసప్ప హిరీవాగ్గె, మల్లికార్జున హిరీవాగ్గె, ప్రకాశ హిరీవాగ్గె, ఆకాశ హిరీవాగ్గె నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీ మంత్రి బండెప్ప ఖాషింపుర, ఆలయ కమిటీ చైర్మన్ ప్రకాశ్ మైత్రే, కార్యనిర్వహణాధికారి అనంతరావు కులకర్ణి, మేనేజర్ సంజీవకుమార్ పాల్గన్నారు.

నూతన నియామకం



నూతన అధ్యక్షుడిని అభినందిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

పటాన్‌చెరు: డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో ఆదివారం నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా అమరేందర్, జనరల్ సెక్రటరీ కె.ఎస్ జనార్దన్, టెజరర్‌గా జోషికుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అమరేందర్ మాట్లాడుతూ.. కాలనీలోని అన్నీ సమస్యలను అందరి సహకారంతో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎండీఆర్ ఫౌండేషన్ కో– కన్వీనర్ పృథ్వీ , చైర్మన్ రాఘవేందర్ రెడ్డి, కాలనీ మాజీ ప్రెసిడెంట్ మాణిక్య రెడ్డి, పాత పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.